పదిలో వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

గురుకులం క్యాలెండర్లు విడుదల చేస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా

ఉట్నూర్, ఫిబ్రవరి 7: ఐటీడీఏ పరిధిలోని గురుకులాల్లో పది, ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా పేర్కొన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ పీవో క్యాంపు కార్యాలయంలో గురుకులం క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందాలన్నారు. అందుకు అధికారులు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో గురుకులం ఆర్‌సీవో అగస్టాన్, టీటీఆర్‌ఈఐటీఏ రీజనల్ ప్రెసిడెంట్ గోవర్ధన్, వైస్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ హరిరాం, పృథ్వీ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

బోథ్, ఫిబ్రవరి 7: సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని షీటీం ఏఎస్ఐ సునీత అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సొనాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ఫొటో మార్ఫింగ్, సోషల్ మీడియాపై జాగ్రత్త ఉండాలన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి అసభ్యకరంగా ప్రవర్తిస్తే 100, 1930 నంబర్లకు డయల్ చేయాలన్నారు. వీటిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సుశీల, ప్రధానోపాధ్యాయుడు సచిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుష్ఠును ప్రాథమిక దశలోనే గుర్తించాలి

- ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్
- చాందా మైనార్టీ బాలుర పాఠశాలలో అవగాహన

మాట్లాడుతున్న ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్

ఎదులాపురం, ఫిబ్రవరి 7: కుష్ఠు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఎలాంటి అంగవైకల్యం కలగదని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా మైనార్టీ బాలుర పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంకోలి ఆధ్వర్యంలో స్పర్శ్ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ కుష్ఠు వ్యాధికి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, దవాఖానల్లో ఎండీటీ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అనుమానిత లక్షణాలు ఉన్నవారు దగ్గరలోని ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, వైద్యులను సంప్రదించాలని సూచించారు. జిల్లా కుష్ఠు నివారణ అధికారి డాక్టర్ గజానన్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధిపై ఎలాంటి భయాందోళనలు పెట్టుకోకుండా అనుమానిత లక్షణాలు ఉన్నవారు సమీపంలోని వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని కోరారు. అనంతరం కుష్ఠు వ్యాధి నివారణకు పాటుపడుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డిప్యూటీ పారా మెడికల్ అధికారి వామన్‌రావ్, ఎంఎల్‌హెచ్‌పీ అశ్విని, ఆరోగ్య పర్యవేక్షకుడు సుభాష్, ఏఎన్ఎం తార, ప్రిన్సిపాల్ వందన, ఆశ కార్యకర్త పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ పరీక్షలు పరిశీలన

ఎదులాపురం, ఫిబ్రవరి 7: 100 రోజుల టీబీ కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ రూరల్ మండలం అంకొలి పీహెచ్‌సీ పరిధిలోని బంగారుగూడ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో టీబీ అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే గ్రామాల్లో అవసరమున్న వారికి ఎక్స్‌రే వాహనంలోనే ఎక్స్‌రే తీశారు. శుక్రవారం డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ సందర్శించారు. టీబీ నిర్ధారణ పరీక్ష తీరును పరిశీలించారు. 276 మందికి పరీక్షలు చేసి 83 మందికి ఎక్స్‌రే తీశారు. కార్యక్రమంలో డాక్టర్లు సర్పరాజ్, కృష్ణవేణి, సూపర్‌వైజర్ శకుంతల ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి. ఈశ్వర్ రెడ్డి, పవార్ ప్రేమ్‌సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ సమి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి

ఎదులాపురం, ఫిబ్రవరి 7: రమాబాయి అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఆదిలాబాద్ కైలాష్ నగర్‌లోని అశోక బుద్ధ విహార్‌లో మాత రమాబాయి అంబేద్కర్ మహిళ మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బంతే ఆర్యసంఘ మిత్ర, రమాబాయి అంబేద్కర్ అధ్యక్షులు దయశీల హుకే, తెలంగాణ రాజ్య సంఘటకురాలు అశ్విని, ప్రధాన కార్యదర్శి పుష్పలత జాడే, ప్రతిభ వాగ్మారే, స్వప్న, ఎస్ఎస్‌వో దక్షిణ, సంఘటకులు దీపక్‌వాగ్మారే, జిల్లా సంగటక్ రమాకాంత్ కాంబ్లే పాల్గొన్నారు.

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న మాల సంక్షేమ సంఘం నాయకులు

మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

ఆదిలాబాద్ జిల్లా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేశ్ రమాబాయి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు మేకల మల్లన్న, ఎలుక రాజు, పాశం రాఘవేంద్ర, వెంకటస్వామి, అర్జున్, చంటి, రవి, భూమన్న, నర్సింహులు, రాములు, పోశెట్టి, ప్రభాకర్, చంద్రశేఖర్, గంగన్న పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 7: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలోని మిలిందనగర్, బుద్ధనగర్‌లోని బుద్ధవిహార్‌లో బౌద్ధ ఉపాసకిలు, బౌద్ధ ఉపాసకుల ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. మిలిందనగర్‌లోని త్రిరత్న బుద్ధవిహార్‌లో రమాబాయి చిత్రపటానికి ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్, బౌద్ధ ఉపాసకులు, దళితులు, దళిత సంఘాల నాయకులు, ఆయా పార్టీలకు చెందిన నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, బౌద్ధ ఉపాసకులు కాంబ్లే ఉత్తమ్, సావంత్ లహుదాస్, రాజ్‌వర్ధన్, సందీప్, ఉత్తమ్ సూర్యవంశీ, శివాజీ, జితేందర్, మాజీ ఎంపీటీసీ ఆశబాయి, మహామాయ ఉపాసిక సంఘ్ అధ్యక్షురాలు మాయాబాయి, ఉపాసకిలు, దళితులు పాల్గొన్నారు.

నార్నూర్, ఫిబ్రవరి 7 : నార్నూర్, తాడిహత్నూర్, దుప్పాపూర్, ఖడ్కి ఎస్సీగూడ, లోకారి(కే), మారేగావ్, మేడిగూడ, బుద్ధనగర్, మలంగితో పాటు దళిత వాడల్లో దళితులు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బుద్ధ వందనం పాటించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోకండే చంద్రశేఖర్,సునీల్, భీంరావ్, మనోహర్, దేవీదాస్, దుర్గే రుక్మాబాయి, మీనాబాయి, నిర్మల రాధాబాయి పాల్గొన్నారు.

కుభీర్, ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లా కుభీర్‌లోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో అంగన్‌వాడీ చిన్నారులు, తల్లులు, టీచర్లు సత్యశీల తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మిలిందనగర్‌లోని త్రిరత్న బుద్ధవిహార్‌లో నివాళులర్పిస్తున్న దళిత బహుజనులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, **CHITRALWAR MAHENDER** (Old Name) S/o. CHITRALWAR NARAYAN R/o. H.No. 2-1-128, Gujrigalli, Bhainsa, Dist. Nirmal, is hereby declare that Change my name as **"CHITRALA MAHENDER"** (New name) as per all indentification proofs, holding passport No. J0237427 Dt. 26-07-2010 to 25-07-2020 issued at Hyderabad, hence declare.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

సమస్యలు పరిష్కరిస్తాం

బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌తో గుత్పాల గ్రామస్తులు

నేరడిగొండ, ఫిబ్రవరి 7 : బోథ్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని గుత్పాల, యాపల్‌గూడ, లక్ష్మీపూర్ గ్రామాల ప్రజలు మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు ఎమ్మెల్యేకు విన్నవించారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వివిధ గ్రామాల గ్రామపెద్దలు, యువకులు ఉన్నారు.

క్రీడాకారులకు టీషర్టులు అందజేత

క్రీడాకారులకు టీషర్టులు అందజేస్తున్న జాన్సన్ నాయక్

పెంబి, ఫిబ్రవరి 7 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే రేయిన్‌బో వారియర్ జట్టు క్రీడాకారులకు బీఆర్ఎస్ యువ నాయకుడు బడుగు మల్లేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు భూక్యా జాన్సన్ నాయక్ టీషర్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడలపై ఆసక్తి కబర్చాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, షబ్బీర్, సురేందర్‌పాల్గొన్నారు.

పాఠశాలను తనిఖీ చేసిన మానిటరింగ్ అధికారి



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య

దస్తురాబాద్, ఫిబ్రవరి 7 : నిర్మల్ జిల్లా దస్తురాబాద్ మండలం పెర్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నర్సయ్య తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులు, బోధనను పరిశీలించారు. విద్యార్థులను చదివించారు. అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సమాధానం చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ బాగుందని ఉపాధ్యాయులను అభినందించారు. ఆయన వెంట ఎంఈవో గంగాధర్, హెచ్ఎం వెంకట్రాజు, సీఆర్పీ తిరుపతి, ఉపాధ్యాయురాలు రాధిక ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

గుడిహత్నూర్, ఫిబ్రవరి 7 : ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సీతాగోంది గ్రామంలో జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరోకరికి గాయాలయ్యాయి. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గుడిహత్నూర్ నుంచి ఆదిలాబాద్ వైపు బైక్‌పై జిలకురి దత్తు (26) మరో యువకుడు వెళ్తున్నారు. సీతాగోంది గ్రామ పంచాయతీ ఎదురుగా జాతీయ రహదారిపై వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో దత్తు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించారు. మృతుడు జిల్లా కేంద్రంలోని న్యూ కుమ్మరవాడకు చెందిన వాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

నగదు పట్టివేత

కుభీర్, ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సిర్పెల్లి(హెచ్) చెక్‌పోస్ట్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా నగదు పట్టుబడినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. మహారాష్ట్రలోని కీని నుంచి కుభీర్ వస్తున్న నర్సింహారెడ్డిని తనిఖీ చేయగా అతని వద్ద ఎలాంటి పత్రాలు లేకుండా రూ.81వేలు నగదు దొరికినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం..

ఎదులాపురం, ఫిబ్రవరి 7 : ఉద్యోగం ఇప్పిస్తానని రూ.లక్ష తీసుకొని ఓ వ్యక్తిని మోసం చేసిన ఘటన ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ సునీల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని మారుగూడ గ్రామానికి చెందిన పులిమామిడి కృష్ణచారి దగ్గరి నుంచి రెండు సంవత్సరాల క్రితం కొత్త కుమ్మరివాడకు చెందిన పోతిపెల్లి ప్రశాంత్ రూ.2 లక్షలు ఇస్తే డీఆర్డీఏలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.లక్ష తీసుకున్నాడు. అప్పటి నుంచి ఉద్యోగం గురించి అడగగా రేపు, మాపు అంటూ కాలం వెల్లదీశాడు. జనవరి 24వ తేదీన ఉద్యోగం విషయం ప్రశాంత్‌ను అడగగా కృష్ణచారిని బెదిరించాడు. దీంతో బాధితుడు కృష్ణచారి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ప్రశాంత్‌పై చీటింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ పత్రాలు దహనం

ఎస్సీ వర్గీకరణ పత్రాలు దహనం చేస్తున్న దళితులు

నార్నూర్, ఫిబ్రవరి 7 : ఆదిలాబాద్ జిల్లా నార్నూర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌక్ ఎదుట మాలమహానాడు నాయకులు, మహిళలు కలిసి ఎస్సీ వర్గీకరణ తీర్పు పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు లోకండే చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి మాల, మహర్ సమాజానికి అన్యాయం చేసిందన్నారు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సునీల్, మనోహర్, రుక్మాబాయి, మీనాబాయి పాల్గొన్నారు.

ప్రజావాణి- బహిరంగ విచారణ వేదిక

అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

తలమడుగు, ఫిబ్రవరి 7: ఆదిలాబాద్ జిల్లా తలమడుగులోని రైతు వేదికలో పైలెట్ ప్రజావాణి బహిరంగ విచారణ వేదిక కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆర్డీవో వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. పలువురు తమ సమస్యలపై అర్జీలు అందజేశారు. గతంలో అర్జీలు అందజేసిన వారి సమస్యలు పరిష్కరించారు. మండలంలో 282 అర్జీలు రాగా అందులో ఎక్కువగా భూ సమస్యలపై, కొందరు రైతు రుణ మాఫీ కాలేదని దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టేలా బహిరంగా విచారణ చేపట్టామని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గజానంద్, ఎంపీడీవో శేఖర్, తహసీల్దార్ రాజుమోహన్, ఏపీవో మేఘమాల, ఏవో ప్రమోద్ రెడ్డి, కిసాన్ మిత్ర అధికారులు హర్ష, కొండల్ రెడ్డి, పుష్ రమాకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

వరకట్నం వేధింపుల్లో ముగ్గురిపై కేసు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 7: అదనపు వరకట్నం కోసం భార్య తగిరే అనితను వేధించిన భర్తతో పాటు అత్తమామపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఏమాయికుంట గ్రామానికి చెందిన అనితకు నేరడిగొండ మండలంలోని ఇస్‌పూర్ గ్రామానికి చెందిన తగిరే రాయిసింగ్‌తో 2023లో వివాహం జరిగింది. మూడు నెలల నుంచి తగిరే అనితను భర్త తగిరే రాయిసింగ్‌తో పాటు అత్తమామలు తగిరే పంచిబాయి, తగిరే హర్‌సింగ్ అదనపు వరకట్నం కోసం వేధిస్తున్నారు. తగిరే అనిత ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సునీల్ తెలిపారు.

హరిత సేన మండల ఇన్‌చార్జి నియామకం

బొడ్డు నరేశ్

ఉట్నూర్, ఫిబ్రవరి 7: హరిత సేన గ్రీన్ ఇండియా చాలెంజ్ సంస్థ మండల ఇన్‌చార్జిగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌కు చెందిన బొడ్డు నరేశ్‌ను నియమించినట్లు శుక్రవారం ఆ సంస్థ డైరెక్టర్ శ్రీ రాఘవ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తనను ఎంపిక చేసిన డైరెక్టర్ శ్రీ రాఘవ యాదవ్, సభ్యులు బాదావత్ పూర్ణచందర్ నాయక్, నరేశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పన్నులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేయొద్దు

ఖానాపూర్, ఫిబ్రవరి 7: నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రజలు తమ ఇంటి, వ్యాపార పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భాగంగా మార్చి 31వ తేదీ లోపు బకాయిలతో సహా పన్నులు చెల్లించాలని సూచించారు. మున్సిపాలిటీలోని 12 వార్డులకు గాను అధికారులు మూడు బృందాలుగా ఏర్పాడి పన్నుల వసూలు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు పన్నులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేయరాదని, సకాలంలో చెల్లించని వారిపై మున్సిపల్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 7: ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న నర్సరీల్లో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని ఎంపీడీవో అరుణరాణి సూచించారు. శుక్రవారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్, బన్సపల్లి, కంజర్,కాల్వ గ్రామాల్లోని నర్సరీలను ఆమె పరిశీలించారు. మొక్కల పెరుగుదలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్ ఉన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

సోన్, ఫిబ్రవరి 7: ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలు జరిగినప్పుడు ఎంతో ఉపయోగపడుతాయని ఏఎస్పీ రాజేష్‌మీనా అన్నారు. శుక్రవారం నిర్మల్ మండలం చిట్యాల్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించి వాహనాలు నడపాలని సూచించారు. అదే విధంగా సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ లింబాద్రి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 7: నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో ఈ నెల 10వ తేదీన నిర్వహించే వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం విజయ పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. ఆయనతో పాటు ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, ఇతర నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. వేడుకలకు పట్టణ ప్రజలు, పోషకులు హాజరుకావాలన్నారు. సమావేశంలో బీజేపీ నాయకులు భూమయ్య, సుధాకర్, కిషన్ పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటల పరిశీలన

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 7 : నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌తో పాటు పలు గ్రామాల్లోని ఆయిల్‌పామ్ తోటలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బీవీ రమణ పరిశీలించారు. ఆయిల్‌పామ్ తోటలను సాగు చేయడం వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. రైతులు ప్రభుత్వ రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

ఆదిలాబాద్ శాఖ (00221)
GMR టవర్స్, సినిమా రోడ్, నేతాజీ చౌక్, ఆదిలాబాద్-504 001.

స్వాధీనతా ప్రకటన [రూల్ - 8(1)] (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదిలాబాద్ శాఖ (00221)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన బకాయి మొత్తం 30-09-2024 నాటికి **రూ. 10,12,860.52 (పది లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)** + హోమ్‌లోన్ ఖాతాలో తెలిపిన నెలవారి వాయిదాలు మరియు వడ్డీని తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు: **1. శ్రీ పపిన్‌వార్ యోగేష్, తండ్రి: శ్రీ పపిన్‌వార్ సూర్యకాంత్,** ఫ్లాట్ నెం. 102, గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ బాలాజీ రేణుక రెసిడెన్సీ, ద్వారకా నగర్, ఆదిలాబాద్-504 001. **2. శ్రీమతి అశోక్ నాలం, తండ్రి: శ్రీ నాలం బాపూరావ్,** ఇం.నెం. 5-4-54, అశోక్ రోడ్, ఆదిలాబాద్, తెలంగాణ-504 001 వారిని కోరుతూ 24-10-2024 తేదీగల డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్‌లోని రూల్ 9తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **05-02-2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 30-09-2024 నాటికి **రూ. 10,12,860.52 (పది లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల అరవై రూపాయల యాభై రెండు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు నెలవారి వాయిదాలు కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదిలాబాద్ శాఖ (00221)** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులు/తనఖాదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించడానికి రుణగ్రహీతకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానించారు.

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ

ఆదిలాబాద్ జిల్లా మరియు మండలం, రిజిస్ట్రార్ & సబ్-రిజిస్ట్రార్, ఆదిలాబాద్ అధికార పరిధిలో G.P. మావల యొక్క సరిహద్దులలో ఆదిలాబాద్ జి